సామాన్యుడి ఆయుధం

# తెలంగాణ ప్రభ

శనివారం, ఏప్రిల్ 27, 2024

డిజిటల్



## ఏపీలో నష్టపోతామని తెలిసినా

# సోనియమ్మ తెలంగాణ ఇచ్చారు

- సంగారెడ్డి జిల్లాలో కాంగ్రెస్ ప్రచార సభలో సీఎం రేవంత్ రెడ్డి
- కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందంటే కార్యకర్తల కష్టం.. గొప్పతనమని వ్యాఖ్య
- ఉద్యోగాలు వస్తాయని యువత ఉద్యమం చేసిందన్న ముఖ్యమంత్రి
- కానీ కేసీఆర్ కుటుంబానికే ఉద్యోగాలు వచ్చాయని విమర్శ
- కేసీఆర్ చేతిలో తెలంగాణ తల్లి పదేళ్లు బలయిందని ఆగ్రహం

తెలంగాణ ప్రభ, (సంగారెడ్డి) : తెలంగాణ రాష్ట్రం ఇస్తే ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయంగా నష్టపోతామని తెలిసినా సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చేందుకు సోనియా గాంధీ రాష్ట్రాన్ని ఇచ్చారన్నారు. సోనియమ్మ రాష్ట్రాన్ని ఇచ్చిన తర్వాత పదేళ్ల పాటు తెలంగాణ కేసీఆర్ కబంధ హస్తాల్లో చిక్కుకుపోయిందన్నారు.

సంగారెడ్డి జిల్లాలో కాంగ్రెస్ ప్రచార సభకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది అంటే అది కార్యకర్తల కష్టం... గొప్పతనమే అని కొనియాడారు. భుజం కాయలు కాసేలా కార్యకర్తలు పార్టీ జెండాను మోశారన్నారు.

తెలంగాణ వస్తే ఉద్యోగాలు వస్తాయని రాష్ట్ర యువత ఉద్యమం చేసిందన్నారు. కానీ పేదల ఉద్యోగాల గురించి ఈ పదేళ్ల కాలంలో కేసీఆర్ ఎప్పుడూ పట్టించుకోలేదని విమర్శించారు. కుమారుడు, కూతురు, అల్లుడు, బంధువులకు మాత్రమే కేసీఆర్ ఉద్యోగాలు ఇచ్చారని ఆరోపించారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఎల్బీ స్టేడియంలో 25వేల మందికి నియామక పత్రాలు ఇచ్చామన్నారు.

కేసీఆర్ చేతిలో పదేళ్లు తెలంగాణ తల్లి బలయిందన్నారు. సోనియా గాంధీ ఆరు గ్యారెంటీలు ఇచ్చారని... మనం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఐదు గ్యారెంటీలను అమలు చేశామన్నారు. ఏం పోయే కాలం వచ్చిందో కేసీఆర్ ఆరోగ్యశ్రీని నిర్వీర్యం చేశారని ధ్వజమెత్తారు. నాడు తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ 25 లక్షల ఇందిరమ్మ ఇళ్లు ఇస్తే ఆ ఇళ్లు డబ్బాలు అన్న కేసీఆర్ ఇన్నేళ్లలో ఇచ్చిన డబుల్ బెడ్రూంలు ఎన్ని అని ప్రశ్నించారు.

కేసీఆర్ తన బిడ్డ కోసం బీజేపీని గెలిపించాలనుకుంటున్నారని ఆరోపించారు. జహీరాబాద్‌కు ఫార్మా సిటీని తీసుకువచ్చి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు రద్దు చేస్తుందని హెచ్చరించారు. మోదీ, అమిత్ షాలు కలిసి రిజర్వేషన్లను రద్దు చేయాలని నిర్ణయించుకున్నారన్నారు. రిజర్వేషన్ల రద్దు బీజేపీ విధానం అన్నారు.


## రిపోర్టర్లు కావలెను

సమాజంపై అవగాహన, బాధ్యత కలిగి నిజాన్ని నిర్భయంగా రాయగలిగి, మంచికోసం పని చేయగలననే నమ్మకం ఉన్న ప్రతి ఒక్క రిపోర్టర్‌కి 'తెలంగాణ ప్రభ డిజిటల్ పత్రిక' ఆహ్వానం పలుకుతుంది. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యం.. కొత్త వారికి అవకాశం కల్పిస్తున్నది.

కరీంనగర్, జగిత్యాల పెద్దపల్లి, నిజామాబాద్ జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు, నియోజక వర్గాల వారీగా ఆర్సీలు కావలెను

**మెదక్ ఉమ్మడి జిల్లా..**

ఆందోల్, గజ్వేల్, జహీరాబాద్, దుబ్బాక, నర్సాపూర్, నారాయణ్‌ఖేడ్, పటాన్‌చెరు, మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట నియోజకవర్గాలకు ఆర్సీలు కావలెను

ఆసక్తి కలిగిన వారు సంప్రదించండి

సెల్: 99854 44342


బడే భాయ్ చెప్పంగనే..

## ఛోటే భాయ్.. పొలాలకు మీటర్లు పెడుతడు

బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్

3 లో



## ఈటలని గెలిపించండి

**బీజేపీ నాయకులు పీసరి కృష్ణారెడ్డి**

**తెలంగాణ ప్రభ (కుత్బుల్లాపూర్) :** బౌరంపేట్ 39వ పోలింగ్ బూతులో బిజెపి గడప గడప కు ప్రచారం కార్యక్రమాన్ని నిర్వహించారు మరోసారి మోడీ ప్రభుత్వం రావాలని, అభ్యర్థి ఈటల రాజేందర్ ను భారీ మెజారిటీ తో గెలిపించాలని ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో బౌరంపేట్ బిజెపి నాయకులు, పీసరి కృష్ణారెడ్డి, గోనె మల్లారెడ్డి, డి ప్రభాకర్ రెడ్డి, ఎం జంగారెడ్డి, డి సీతారాంరెడ్డి,వై శ్రీనివాస్ రెడ్డి టీ రాము ముదిరాజ్,వై జంగారెడ్డి, నల్ల రాజి రెడ్డి, టీ బాలు ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.




## మొబైల్ చలివేంద్రం ప్రారంభం

**తెలంగాణ ప్రభ (కోరుట్ల) :** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని షేక్ హుస్సేన్ అండ్ బ్రదర్స్ గ్యాస్ వెల్డింగ్ వారి సౌజన్యంతో ఎంఏ రహీం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మొబైల్ చలివేంద్రాన్ని కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ప్రారంభించారు. కార్యక్రమంలో తిరుమల గంగాధర్, ఎం.ఏ నయీమ్, నాగభూషణం, వసీం, ముఫ్తీ ముజీబుర్ రహీమాన్, మ్యాకల నర్సయ్య, ఎంబేరి సత్యనారాయణ, ముబిన్, చిట్యాల లక్ష్మీనారాయణ, చిలువేరి విజయ్, తదితరులు పాల్గొన్నారు.




## కాంగ్రెస్ కార్యాలయం ప్రారంభం

**తెలంగాణ ప్రభ (కోరుట్ల) :** ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు శుక్రవారం ప్రారంభించారు ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తోపాటు కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎంఏ నయీం, కౌన్సిలర్లు ఎంబెరి నాగభూషణం, మోర్తాడ్ లక్ష్మీనారాయణ, నాయకులు ఆడెపు మధు, మ్యాకల నర్సయ్య, షేర్ నర్సారెడ్డి, గుర్రాల ప్రవీణ్, కరుణాకర్, చిట్యాల లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి, హరీశ్‌రావు విమానంలో చర్చలు జరిపారు

- కేటీఆర్ ఆయన డ్రామాలు గమనించడం లేదు: రఘునందన్ రావు
- నేను కొట్టినట్లు చేస్తా... నువ్వు ఏడ్చినట్లు చెయ్ అని మాట్లాడుకున్నారని వ్యాఖ్య
- రానున్న రోజుల్లో కేసీఆర్, కేటీఆర్‌లను మీడియాలోకి రాకుండా చేసి హరీశ్‌రావు కొత్త పార్టీ పెడతారని ఆరోపణ
- మీడియా, ప్రజల దృష్టిని మళ్లించడం కోసం హరీశ్ రావు, సీఎం రేవంత్ రెడ్డి కొత్త నాటకాలు మొదలు పెట్టారన్న బీజేపీ నేత



**తెలంగాణ ప్రభ, హైదరాబాద్ :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు విమానంలోనే చర్చలు జరిపారని... తన బావ ఆడుతున్న డ్రామాలను కేటీఆర్ గమనించడం లేదని మెదక్ లోక్ సభ బీజేపీ అభ్యర్థి రఘునందన్ రావు విమర్శించారు. నిజాంపేట మండల కేంద్రంలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... రానున్న రోజుల్లో కేసీఆర్, కేటీఆర్‌లను మీడియాలోకి రాకుండా చేసి హరీశ్ రావు కొత్త పార్టీ పెడతారని సంచలన ఆరోపణలు చేశారు. మీడియా, ప్రజల దృష్టిని మళ్లించడం కోసం హరీశ్ రావు, సీఎం రేవంత్ రెడ్డి కొత్త నాటకాలు మొదలు పెట్టారన్నారు. మార్చి 19న విమానంలో ఢిల్లీ నుంచి హైదరాబాద్ వస్తున్న సమయంలోనే వారిద్దరు మాట్లాడుకున్నారన్నారు. నేను కొట్టినట్లు చేస్తా... నువ్వు ఏడ్చినట్లు చెయ్ అని ఇద్దరూ మాట్లాడుకున్నారని విమర్శించారు. హరీశ్ రావు మాటలకు తప్ప చేతలకు పనికి రాడన్నారు. పదేళ్లలో కనీసం రూ.1 లక్ష రుణమాఫీ చేయనందుకు హరీశ్ రావు గన్ పార్క్ వద్ద ముక్కు నేలకు రాయాలని డిమాండ్ చేశారు. మీడియాలో హైలైట్ కావడం కోసమే ఆయన మాటలు చెబుతున్నారన్నారు. ముస్లిం రిజర్వేషన్లు రద్దు చేస్తామని చెప్పిన ఏకైక పార్టీ బీజేపీయే అన్నారు.

## మేడే స్ఫూర్తితో భవిష్యత్ పోరాటాలకు సిద్ధం కావాలి

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** బాన్సువాడలోని తెలంగాణ రాష్ట్ర మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ సమావేశం స్థానిక బాన్సువాడ ఏం సి హెచ్ ఆసుపత్రిలో నిర్వహించారు.ఈ సమావేశానికి దుబాస్ రాములు బాన్సువాడ డివిజన్ కార్యదర్శి అధ్యక్షతన నిర్వహించగా ముఖ్య అతిథులుగా ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి వై. ఓమయ్య హాజరైన్నారు. ఆయన మాట్లాడుతూ... 104 సం.రాలుగా, భారత దేశంలో కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తుందని 44 చట్టాలను నాలుగు కోట్లుగా మారుస్తూ కార్మికుల హక్కులను హరిస్తున్నారన్నారు. సుప్రీంకోర్టు 2016 లో ఇచ్చిన తీర్పును సమాన పనికి సమాన వేతనం అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారని అన్నారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ వ్యవస్థను రద్దుచేసి పర్మినెంట్ చేయాలని 8 గంటల పని , పనిభద్రత కార్మిక హక్కుల రక్షణకై 138 సం.రాల, క్రితం అమెరికా చికాగో నగరంలో కార్మికులు చేసిన విరోచట పోరాటానికి స్ఫూర్తిగా తీసుకొని భవిష్యత్తులో కార్మిక హక్కుల రక్షణకై ఉద్యమానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బాలరాజు నాయకులు దశరథ్, రేణుక, సంతోష్ గౌడ్, గంగాధర్, ధనుంజయ్, మోహన్, సంగీత, సుశీల, రాజేశ్వరి, రజియా బేగం, సురేఖ తదితరులు పాల్గొన్నారు.






## మంత్రి దంపతులకు శుభాకాంక్షలు

రాష్ట్ర రోడ్డు భవనాలు, సినిమాటో గ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా జూబ్లీహిల్స్‌లోని మంత్రి నివాసంలో ఆదర్శ దంపతులను టీపీసీసీ కార్యదర్శి పీసరి మహిపాల్ రెడ్డి కలిసి జ్ఞాపిక అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

- తెలంగాణ ప్రభ (కుత్బుల్లాపూర్)






# కాంగ్రెస్ పార్టీ గెలుపులో
# సోషల్ మీడియా పాత్ర కీలకం

### ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

**తెలంగాణ ప్రభ (కుత్బుల్లాపూర్) :** జూబ్లీహిల్స్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో టిపిసిసి సోషల్ మీడియా చైర్మన్ మన్నె సతీష్, స్టేట్ కోఆర్డినేటర్ నవీన్, ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టీపీసీసీ మీడియా కమ్యూనికేషన్ చైర్మన్ రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతి ఒక్కరు కష్టపడి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి ఎంతో కృషి చేశారని, ఈ నాయకుడైన తన ప్రసంగాన్ని ప్రజలకు చేరే విధంగా సోషల్ మీడియా క్రియాశీలకంగా పని చేస్తుందని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో సోషల్ మీడియా ద్వారా కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనను సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి చేరువయ్యేలా కృషి చేయాలని అన్నారు .ఈ ఎన్నికల్లో మనం యుద్ధం చేసే సమయం ఆసన్నమైందని ప్రతి ఒక్కరు యుద్ధంలో పాల్గొన్న సైనికుల పనిచేసి పార్లమెంటు ఎన్నికల్లో



విజయం సాధించేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రేవంతన్న సైన్యం రాష్ట్ర అధ్యక్షులు నరసింహ, సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి జిల్లా కోఆర్డినేటర్లు అసెంబ్లీ, మండల, గ్రామ ,కోఆర్డినేటర్లు, కుత్బుల్లాపూర్ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బత్తిన రామ్ కుమార్ గౌడ్, డాన్ శీను, జహీరాబాద్ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పాండు, సుజనాకర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## బడే భాయ్ చెప్పంగనే.. ఛోటే భాయ్..
# పొలాలకు మీటర్లు పెడుతడు

### బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్

**తెలంగాణ ప్రభ, (మహబూబ్‌నగర్) :** లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి ఓటు వేసినా.. కాంగ్రెస్‌కు ఓటు వేసినా వ్యవసాయబావుల వద్ద మోటార్లకు కరెంటు మీటర్లు పెడతారని బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు రైతులను హెచ్చరించారు. మహబూబ్‌నగర్ జిల్లాకేంద్రంలోని కేసీఆర్ రోడ్‌షో నిర్వహించారు. అనంతరం క్లాక్‌టవర్ వద్ద జరిగిన అశేష జనవాహినిని ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'నరేంద్ర మోదీ ఒక మాట చెప్పిండు. కేసీఆర్ వ్యవసాయబావుల దగ్గర నువ్వు తప్పకుండా మీటర్లు పెట్టాలి. మీటర్లు పెట్టకపోతే సంవత్సరానికి రూ.5వేలకోట్ల గ్రాంట్ బంద్‌చేస్తా అన్నడు. నేను నరేంద్ర మోదీ నా ప్రాణం పోయినా.. తలకాయ తెగినా మీటర్లు పెట్టా అని చెప్పిన' అన్నట్లుగా తెలిపారు.

**అట్లయితే మీటర్లు పెడుతా అంటడు..**

'ఎన్నికల్లో బీజేపీకి ఓటు వేస్తే.. మీటర్లు పెడుతం అని చెప్పంగ కూడా రైతులు మాకే ఓట్లు వేశారు. ఖచ్చితంగా మీటర్లు పెడుతా అంటడు. ఇప్పుడున్న ముఖ్యమంత్రి ఛోటే భాయ్.. నరేంద్ర బడే భాయ్. ఛోటే బాయ్‌కి ఓటు వేసినా.. నరేంద్ర మోదీకి ఓటు



వేసిన ఒక్కటే. ఒక్క ఛోటే భాయ్‌కి ఓటు వేసినా.. పెద్దన్న పెట్టుమంటున్నడు పెడుతా అంటడు. బీజేపీకి ఓట్లు వేసినా గ్యారెంటీగా మీటర్లు పెడుతరు. మీటర్లు పెట్టించుకునేందుకు బీజేపీకి ఓటు వేయాలా? దయచేసి ఆలోచన చేయాలి. ఏడు మండలాలు మని గుంజి ఆంధ్రాకు ఇచ్చిండు. 400 మెగావాట్ల సీలేరు పవర్‌ప్లాంట్‌ను ఏపీకి ఇచ్చిండు. ఇటువంటి నరేంద్ర మోదీకి మనం ఓటు ఎందుకు వేయాలి' అంటూ ప్రశ్నించారు.

**డీకే అరుణకు ఎందుకు ఓటేయాలి..?**

'తెలంగాణ ఉద్యమం మనం చేస్తుంటే.. ఆంధ్రావాళ్లు మన నీళ్లు ఎత్తుకుపోతుంటే.. ఇక్కడి నుంచి కాలువ పెట్టి.. ఆ నాడు రఘువీరారెడ్డి పాదయాత్ర చేయడానికి వస్తే ఇదే డీకే అరుణ పోయి మంగళహారతి ఇచ్చి అయ్యా మంచిగ తీసుకుపోతున్నవ్ మా తెలంగాణ నీళ్లు. తీసుకుపో అని మంగళహారతి పట్టింది. ఈమెకే ఓటు వేయాలా? డీకే ఆరుణకు ఓటు వేయడమేంటే ఏందీ? వీళ్లు అక్కరకురాని సుట్టాలు. బీజేపీ అక్కరాని సుట్టం. మొక్కినా వరమియ్యని వేల్పు. ఎందుకు భారతీయ జనతా పార్టీకి ఓటు వేయాలి ? మన కన్ను మనమే పొడుసుకుందమా? మనకు విషం ఇస్తే మనమే తాగుదామా? దయచేసి ఆలోచన చేయాలి' అంటూ ప్రజలకు పిలుపునిచ్చారు కేసీఆర్.

## ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ప్రతిభ చాటిన అజయ్

### ఇంటర్ సీఈసీ ప్రథమ సంవత్సరంలో 449 మార్కులు సాధించిన విద్యార్థి



**తెలంగాణ ప్రభ (సిరిసిల్ల) :** ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలు వెలువడిన నేపథ్యంలో మహాత్మ జ్యోతిబాపూలే తెలంగాణ బిసి వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్ సొసైటీలో లో చదువుతున్న రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం నేరెళ్ల గ్రామానికి చెందిన విద్యార్థి గొర్రె అజయ్ ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో సీఈసీ గ్రూపులో 449 మార్కులు సాధించాడు. తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ఇచ్చిన ప్రేరణతో తాను ప్రథమ స్థానంలో నిలిచేందుకు అవకాశం కలిగిందని అజయ్ అన్నారు. ప్రిన్సిపాల్ శ్రీనాథ్, వీర ప్రభాకర్లకు కృతజ్ఞతలు తెలిపారు. పట్టుదలతో చదివితే మంచి ఫలితం సాధించవచ్చు ఈ సందర్భంగా అజయ్ సహా విద్యార్థులను కోరారు.



## గడపగడపకూ బీజేపీ

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** పోతంగల్ మండల కేంద్రంలోని వర్ని మండల భారతీయ జనతా పార్టీ కోఆర్డినేటర్ పబ్బ శేఖర్ ఆధ్వర్యంలో గడప గడపకు బిజెపి పార్టీపై విస్తృత ప్రచారం కార్యకర్తలందరితో కలిసి నిర్వహించారు. పోతంగల్ లోని 19,20 వార్డులలో తిరుగుతూ బిజెపి సంక్షేమ పథకాలు పై ప్రజలకు అవగాహన కల్పిస్తూ కరపత్రాలను ఓటర్లకు పంపిణీ చేశారు. జహీరాబాద్ ఎంపీ అభ్యర్థి బీబీ పటేల్ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలందరూ విస్తృత ప్రచారం చేయడం జరుగుతుందని పాత్రికేయులతో తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని బిజెపి ఎంపీలు అధిక మొత్తంలో గెలిచి నరేంద్ర మోడీకి గిఫ్టుగా పంపియడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బజరంగ్ హనుమాన్లు సాయినాథ్ పవన్ బస్వంత్ గంగాధర్ ఓమన్న కిరణ్ సెట్ అశోక్ బండారి గంగారం బిజెపి పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎంపీ స్వతంత్ర అభ్యర్థిగా సీతారాం నాయక్



**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** జహీరాబాద్ పార్లమెంట్ స్వతంత్ర అభ్యర్థిగా కోటగిరి మండలం దేవుని గుట్ట తండాకు చెందిన కోల సీతారాం గురువారం సంగారెడ్డి లో నామినేషన్ దాఖలు చేశారు.ఆయన మాట్లాడుతూ... ఇంకా అభివృద్ధి కావాల్సిన అవసరం చాల ఉందని, బడుగు బలహీనర్గాల కొరకు తమవంతు కృషి చేస్తానని, రైతాంగ సమస్యల పరిష్కారం, ఉచిత విద్య, వైద్యం, ఉపాధి అవకాశాల కోసం పోరాటం చేస్తానని సీతారాం పాత్రికేయులతో తెలిపారు.

## మలేరియాపై అవగాహన

**తెలంగాణ ప్రభ (కోరుట్ల) :** జగిత్యాల జిల్లా కథలాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ప్రపంచ మలేరియా దినోత్సవం నిర్వహించారు. కథలాపూర్ మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. దోమలు పుట్టకుండా, కుట్టకుండా చూసుకుందాం, మలేరియాను తరిమికొడదాం అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ వైద్యాధికారిణి పి.సింధూజ మాట్లాడుతూ.... ప్రతి ఒక్కరూ ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారిణి సింధూజ, సీహెచ్ఓ సుగుణ, సిహెచ్ఎన్ లూసీ, హెల్త్ సూపర్ వైజర్ నాగభూషణం,ల్యాబ్ టెక్నీషియన్ చిన్న రాజం, ముక్తార్ ఏఎన్ఎంలు, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

## విశాల సహకార సంఘం అధ్యక్షుడిగా తిరుపతి

**తెలంగాణ ప్రభ (కోరుట్ల) :** జగిత్యాల జిల్లా మెటుపల్లి పట్టణంలోని విశాల సహకార సంఘం నూతన అధ్యక్షుడిగా కొమిరెడ్డి తిరుపతిరెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. విశాల సహకార సంఘ భవనంలో డి సి ఓ సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన ఎన్నిక సమావేశంలో పదిమంది డైరెక్టర్లు హాజరు కాగా ఏకగ్రీవంగా 9 మంది డైరెక్టర్లు కొమిరెడ్డి తిరుపతిరెడ్డి కి మద్దతు తెలపడంతో నూతన అధ్యక్షుడిగా కొమిరెడ్డి తిరుపతి రెడ్డి ఎన్నికైనట్లు డి సి ఓ సత్యనారాయణ ప్రకటించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కోరుట్ల నియోజకవర్గ నర్సింగరావు నూతన అధ్యక్షుడు కొమిరెడ్డి తిరుపతిరెడ్డి ని ఘనంగా సన్మానం చేశారు. కార్యక్రమంలో డిసిఓ సత్యనారాయణ సీనియర్ ఇన్స్పెక్టర్ నిజాముద్దీన్, ఉపాధ్యక్షులు సులుకంటి సంజీవరెడ్డి ,డైరెక్టర్స్ అల్లూరి రాజేశ్వర్ రెడ్డి, గాజా రాజారెడ్డి, చెర్లపల్లి హనుమాన్లు గౌడ్, శ్రీనివాస్, రాములు, ప్రమీల, సరోజా, గోరువంతుల మారుతి పాల్గొన్నారు.

## అవగాహనతో గణితం సులభం

**తెలంగాణ ప్రభ (కోరుట్ల) :** గణిత భోదనలో ఎప్పటికప్పుడు కొత్త పద్ధతులు భోదకులు నేర్పించినప్పుడే విద్యార్థుల్లో ఆసక్తి పెరుగుతుందని టీ బీసీ జేఏసి రాష్ట్ర అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ అన్నారు. శుక్రవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని నేతాజీ వృత్తి విద్యా కాలేజీ సమావేశ మందిరంలో ప్రముఖ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ వర్ధంతి వేడుకలను నిర్వహించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హరి ఆశోక్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గణిత భోదనలో నిష్ణాతులైన అధ్యాపకులను హరి ఆశోక్ కుమార్ చేతుల మీదుగా కాలేజీ యాజమాన్యం సన్మానించారు. అనంతరం హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ గణిత సమస్యలను సులభంగా చేసేందుకు నేతాజీ కాలేజీ ప్రిన్సిపాల్ బి.గంగాధర్ రూపొందించిన భోదన పద్ధతులను అభినందించారు. ప్రస్తుత పోటీని తట్టుకోవడానికి కొత్త విధానాలను అన్వేషించి గణిత అధ్యాపకులు అమలు చేసినప్పుడే విద్యార్థులు తమ ప్రతిభను చాటుకొనే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నేతాజీ కాలేజీ కరెస్పాండెంట్ సింగం భాస్కర్,ప్రిన్సిపాల్ గంగాధర్,టీ బీసీ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి బండారి విజయ్,మహిళా జేఏసి జిల్లాఅధ్యక్షురాలు కస్తూరి శ్రీమంజరి, పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి బొల్లం విజయ్, ఉపాధ్యక్షుడు వెలుముల ప్రకాష్ ,సీనియర్ సిటీజేన్స్ జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, అధ్యాపకులు శ్రీనివాస్,వెంకటేశ్వర్లు, ఉమ్మడి జిల్లా విద్యార్థి జేఏసీఅధ్యక్షుడు ధోనూరి భూమాచారి, తదితరులు పాల్గొన్నారు.

# ఆటిజం - ఒక మానసిక వైకల్యం




కొన్ని వ్యాధులు పుట్టాక, పెరిగి పెద్దయ్యాక వస్తాయి కానీ కొన్ని వ్యాధులు పుట్టుకతోనే వస్తాయి. గుండె జబ్బులు వంటి కొన్ని శారీరక లోపాలు పుట్టుకతోనే కొందరికి వస్తాయి. అదే విధంగా కొన్ని మానసిక సమస్యలు కూడా పుట్టుక తోనే కొందరికి వస్తాయి. అటువంటి మానసిక సమస్యలలో 'ఆటిజమ్' అనే వ్యాధి కుడా ఒకటి. ఈ వ్యాధి గురించి ప్రజలలో అవగాహన కల్పించేందుకు ఐక్యరాజ్య సమితి ఒక రోజును నిర్ణయించింది. ప్రతి సంవత్సరం ఏప్రిల్ 2వ తేది నాడు "ప్రపంచ ఆటిజం అవేర్ నెస్ డే" ను జరుపుకుంటుంది ప్రపంచమంతా. మానవ శరీరంలోని జన్యు ఉత్పరివర్తనాల ద్వారా ఈ లోపం కలుగుతుంది. ఇది పుట్టుకతో జన్యుపరంగా వంశానుక్రమంగా వచ్చే ఒక మానసిక లోపం.

1911 లో 'ఆటిజమ్' అనే పదం తొలిసారిగా ప్రయోగించబడింది. మానసిక వైద్యుడైన "యూజెన్ బ్యూలర్" దీన్ని రూపొందించారు. స్కిజోఫ్రీనియా వ్యాధి లక్షణాల్లోని మరోక సమూహ లక్షణాలను విడదీయటానికి ప్రయత్నించారు 'బ్యూలర్' దీనిని గ్రీకు పదం ఆటోస్ నుంచి స్వీయ అన్నే అర్ధంలో తీసుకున్నాడు. ఈ స్విస్ వైద్యుడు 'స్వీయ అభిమానం' అనే అర్ధంలో 1910 లోనే దీనిని నిర్వచించినప్పటికీ ఆమోదించటానికి సమయం పట్టింది.

1747 సంll లోనే బ్లెయర్ అనే పన్నెండెళ్ళ బాలుడు ఆటిస్టిక్ లక్షణాలు ఉన్నట్లుగా గుర్తించారు. 'గున్యా సుఖరేవా' అనే ఒక సోవియట్ చైల్డ్ సైకియాటిస్ట్ ఇలాంటి లక్షణాలున్న జబ్బును గురించి 1925 లో రష్యన్ జర్నల్ లోనూ, 1926 లో జర్మన్ జర్నల్ లోనూ వివరించారు.

ఆటిజమ్ అనే పదం కన్నేర్ ఆటిజమ్, క్లాసిక్ ఆటిజమ్ అనే పేర్లతో ప్రస్తావించబడుతుంది. ఇదోక "న్యూరో డెవలప్ మెంట్ డిజార్డర్. మళ్ళీ మళ్ళీ చేసే ప్రవర్తనల ద్వారా, సుమాజిక సంబంధాల సవాళ్ళ తో ఈ వ్యాధి మొదలవుతుంది. సాధారణంగా రెండు సంవత్సరాల లోపే ఈ వ్యాధిని గుర్తించవచ్చని వైద్య నిపుణులు చెపుతున్నారు. ఈ వ్యాధి బారిన పడిన బాలలు సామాజిక ఒంటరితనాన్ని అనుభవిస్తారు. ఉపాధి సమస్యలు, ఉద్యోగాలు పూర్తిగా శూన్యం. ఇంకా వత్తిడిని అనుభవిస్తారు. ఆటిస్టిక్ పిల్లలు వారి శారీరక మానసిక పెరుగుదలలో కొంత నిదానంగా అభివృద్ధి జరుగుతూ ఉంటుంది. 2 సంIIల వయసు తర్వాత కమ్యూనికేషన్ మరియు సామాజిక నైపుణ్యాలలో బాగా వెనకబడి ఉటారు.

డాక్టర్ లియో కానర్ అనే బాలల మానసిక వైద్య నిపుణుడు "ఆటిస్టిక్ డిస్ట్రబెన్సెస్ ఆఫ్ ఎఫెక్టివ్ కాంటాక్ట్" అనే వ్యాసంలో ఆటిజమ్ లక్షణాలను వర్ణించారు. 1943లో కానర్ తన వ్యాసంలో ఆటిజమ్ ను "సామాజిక మరియు ఉద్వేగమైన మానసిక లోపం" అని నిర్వచించారు. అదే క్రమంలో 1944 లో "హాన్స్ ఆస్పర్జర్ " ఆనే వైద్యుడు "ఆటిజమ్ సైకో పాథాలజీ ఆరికిల్" అనే వ్యాసంలో ఆటిజమ్ అంటే ఏమిటో వివరించాడు. సాధారణ పిల్లలు సులభంగా చెయ్యగలిగిన సోషల్, కమ్యూనికేషన్ స్కిల్స్ ను ఆటిజమ్ పిల్లలు కష్టంగా భావిస్తారనీ, చెయ్యలేరనీ నిర్వచించాడు. ఈ రెండు వ్యాసాల ద్వారా ఆటిజమ్ ను నిర్వచించటంలో ప్రధాన పాత్ర పోషించాయి. స్కిజోఫీనియా నుంచి ఆటిజమ్ ను వేరు చేయటంలో కానర్, అస్పర్జర్ రాసిన వ్యాసాలు చాలా ఉపకరించాయి. అందువలననే ఈ వ్యాధిని కానర్ ఆటిజమ్, ఆస్పర్జర్స్ సింగ్రోమ్ అనే ఆ ఇరువురి వైద్యుల పేర్లతో పిలవడం ఆరంభించారు. ఈ మానసిక లోపం అమ్మాయిలలో కన్నా అబ్బాయిలలో ఎక్కువగా కనిపిస్తుంది. ప్రతి 113 మందిలో ఒకరికి ఆటిజమ్ ఉన్నట్లుగా గణంకాలు చెబుతున్నాయి.

గర్భధారణ సమయంలో జరిగిన ప్రమాదాల వలన, ఆల్కహాల్, కొకైన్ వంటి మత్తు మందులు తీసుకోవటంలోనూ, సీసం, పురుగు మందులు వంటి వాయు కాలుష్యాలను పీల్చడం వలననూ, రుబెల్లా వంటి అంటు వ్యాధులు రావడం వల్లనూ పుట్టే పిల్లలో ఇలాంటి సమస్యలు ఏర్పడవచ్చు. పిండం ఎదుగుదలలో లోపాలు ఏర్పడి ఆటిజమ్ సమస్యగా బయటకు వస్తాయి. మెదడులోని సమాచార ప్రక్రియను ఆటిజమ్ ప్రభావితం చేస్తుంది. వీటిలోని హై ఫక్షనింగ్ ఆటిజమ్ ను ఆస్పర్జర్ సింగ్రోమ్ గా వ్యవహరిస్తారు. ప్రపంచ వ్యాప్తంగా ఆటిజమ్ బాధితులు పెరుగుతూనే ఉన్నారు. 2017 నాటికి ఆటిజమ్ తో బాధపడే పిల్లలు 1.5%. మంది ఉన్నట్లుగా లెక్కలు నిర్ధారిస్తున్నాయి. ఈ సమస్య ఆడవారి కంటే మగవారిలో నాలుగు నుండి ఐదు రెట్లు ఎక్కువగా వస్తుందని నిర్ధారణ అయినది. ప్రస్తుతమున్న జీవన విధానంలో ఈ సమస్య ఇంకా పెరిగే అవకాశాలున్నాయని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

ఆతిజమ్ యొక్క లక్షణాలను బాల్యంలోనే గమసించవచ్చు. పిల్లలు బోర్లాపడటం, పాకటం, నడవటం, మంట్లాడటం వంటి ఎదుగుదల ప్రక్రియల్లో తెడాలు ఉంటూ వస్తాయి. ఆటిజమ్ ఉన్న బాలలు కొన్ని విషయాలలో తీవ్రంగా బలహీన పడతారు. ఒకే విషయాన్ని పదే పదే చర్చిస్తుంటారు. కాళ్ళకు చెప్పులు బూట్లు తొడుక్కోవడంలోనూ బూట్ల లేసులు కట్టుకోవడంలోను, చొక్కాలకు గుండీలు పెట్టుకోవడం లోనూ ఆటిజం బాధితులు ఇబ్బంది పడతారు. సమాజంలోని వ్యక్తులతో సరిగా సంభాషించడం లోనూ కళ్ళలోకి సూటిగా చూసి మాట్లాడటం లోనూ కష్టపడతారు. అదే మరికొన్ని విషయాలలో అత్యంతో తెలివి తేటలు ప్రదర్శిస్తారు. కొంతమంది కంప్యూటర్ వాడటం లోనూ మరికొందరు పెయింటింగ్ లోనూ, ఫోన్ యాప్ లను వినియోగించటం లోనూ సాధారణ పిల్లల కన్నా మరింత చురుకుగా ఉంటారు. ఈ చిన్న చిన్న లక్షణాల వలన వ్యాధి బాధితులను గుర్తించడం కష్టం. ఆటిస్టిక్ బాధితులు తమ బావోద్వేగాలను ప్రదర్శించడంలో, సామాజిక అవగాహనను ప్రదర్శించడంలో తక్కువగా ఉంటారు. వీరికి కొంత శిక్షణ అవసరం పడుతుంది. స్కూళ్ళలో చదువు నేర్చుకోవడం లోనూ, గణిత సమస్యలు సాధించడం లోనూ వెనకబడి ఉండటం మూలంగా కొద్దిగా ప్రత్యేక శిక్షణ ఇవ్వడం అవసరం.

ఆటిస్టిక్ వ్యక్తుల ప్రవర్తనలలో అనేక రూపాలు ఉంటాయి మూస ప్రవర్తనలు, సమానత్వం ఆచార ప్రవర్తన, కంపల్సివ్ ప్రవర్తనలు పరిమితం చేయబడిన ఆసక్తులు వంటిని సాదారణంగా ఆటిజమ్ వారి లక్షణాలు కొంతమంది తమ వెళ్ళతో తమ కళ్ళనే పొడుచుకోవడం, తమ చేతలకు కాళ్ళకు గాయాలను చేసుకోవడం వంటి స్వీయ గాయాలను చేసుకుంటుంచారు. జీర్నాశయ సమస్యలు వీరిలో ఎక్కువగా కనిపిస్తాయి. ఇంకా సామాజిక బలహీనతలైన చిరాకు, నిద్ర సమస్యలు, భాషా వైకల్యాలు వంటి మానసిక స్థితులలో మార్పులు కనిపిస్తాయి ఆటిజమ్ ఉన్న పిల్లల తల్లిదండ్రుల క్కూడా అధికంగా ఒత్తిడి కలుగుతుంది. రుబెల్లా వ్యాధికి, టీకాలిచ్చినట్లైతే ఆటిజమ్ చాలా వరకు తగ్గించవచ్చు.

ఆటిజమ్ అని రోగ నిర్ధారణ చెయ్యడం సున్నితమైన వ్యవహారం. ఒక శిశు వైద్యుడు పిల్లల అభివృద్ధి చరిత్రను తీసుకోని, మరియు పిల్లలను శారిరకంగా పరిశీలిచించడం ద్వారా కొంత అవగాహన కలుగుతుంది. మానసిక వైద్యుడు కొంత ఐక్యూ టెస్ట్ ద్వారా, మరియు కొన్ని ప్రేమానిక సాధనాల ద్వారా కొంతవరకు రోగ నిర్ధారణను చేస్తారు.. రోగ నిర్ధారణ జరిగాక తల్లి దండ్రులకు ఆటిజమ్ మీద అవగాహన కల్పిస్తారు.

అటిజమ్ రాకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలి వచ్చిన వాళ్ళు సాధారణ జీవితం గడిపేలా ట్రెయినింగ్ ఇవ్వాలి. కొన్ని సంస్థలు వీరికి ఉపాధి కల్పించేందుకు ముదుకు రవళి. వాళ్ళ జీవితం వారు గడిపేలా ఎవరి మీదా ఆధార పడకుండా ఉండేలా శిక్షణ ఇవ్వాలి. ఈ లోపాల గురించి ప్రజల్లో అవగాహన పెంచి తగు జాగ్రత్తలు తీసుకోవాలి. అనువంశికంగా జన్యువుల ద్వారా ఏర్పడే మానసిక లోపల గురించి ప్రజలకు తెలియ జెప్పేందుకు ఇలాంటి దినాలు జరుపుకుంటున్నాం. ఇది అటిజం డే విశేషాలు.



వ్యాసకర్త
డాక్టర్ కందేపి రాణీప్రసాద్